ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 05.10.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వివాదాస్పదమైన హైడ్రా సంస్థకు మరిన్ని అధికారాలు ఇచ్చే ఆర్డినెన్స్ కు సంబంధించి ఈ రోజు గెజెట్ నోటిఫికేషన్ వెలువడింది.
2. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం విషయంలో అప్పటి కాంగ్రెస్ అధిష్టానాన్ని ఒప్పించిన ఘనత మాజీ మంత్రి వెంకటస్వామికే చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
3. డిసెంబర్ 9వ తేదీనే రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి పది నెలలు గడుస్తున్నా మాఫీ విషయాన్ని పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ తారకరామారావు విమర్శించారు.
4. మూసీ పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్న వారికి ప్రత్యామ్నాయంగా ఇళ్లు ఇప్పించడంతో పాటు వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఐ. టి., పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు.

HYDRA: వివాదాస్పదమైన హైడ్రా సంస్థకు మరిన్ని అధికారాలు ఇచ్చే ఆర్డినెన్స్ తెలంగాణ గవర్నర్ జిష్ణు వర్మ ఆమోదించారు. హైదరాబాద్లోనూ చుట్టుపక్కల కట్టడాలను కూల్చివేస్తున్న హైడ్రా సంస్థకు దీనితో మరిన్ని అధికారాలు లభించాయి. ఈ మేరకు అధికారిక గెజెట్ నోటిఫికేషన్ వెలువడిందని అధికార వర్గాలు తెలియచేశాయి. గవర్నర్ ఆమోదించిన హైడ్రా ఆర్డినెన్స్ అసెంబ్లీ తదుపరి సమావేశంలో సభకి సమర్పిస్తారు. అసెంబ్లీ ఆమోదం పొందితే ఈ ఆర్డినెన్స్ చట్టంగా మారుతుంది. ఈ ఆర్డినెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అనేక కీలకమైన చట్టాలను సవరించింది.
desk

**CM:** కేంద్ర మాజీ మంత్రి వెంకట స్వామి 95వ జయంతి సందర్భంగా ఆయనకు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నివాళి అర్పిస్తున్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో వెంకట స్వామి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఈ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ లోనూ , ముఖ్యంగా తెలంగాణ ప్రాంత ప్రజలకు , పేదల సముద్ధరణ కోసం వెంకట స్వామి అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు వక్తలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం విషయంలో అప్పటి కాంగ్రెస్ అధిష్టానాన్ని ఒప్పించిన ఘనత మాజీ మంత్రి వెంకటస్వామికే చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణా ప్రాంతంనుంచీ జాతీయ స్థాయిలో

ఖ్యాతి గాంచిన కొద్ది మందిలో కాకా గా పేరుగాంచిన వెంకట స్వామి ఒకరని అన్నారు. మూసీ సుందరీకరణ వివాదంపై మాట్లాడుతూ... మూసీ నిర్వాసితులను ఆదుకునేందుకు సూచనలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీలను కోరారు. అవసరం అయితే రాష్ట్ర పోలీసు అకాడమీ గ్రౌండ్స్ ను మలక్ పేట్ గ్రౌండ్ ను పేదల ఇళ్ళ కోసం కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు ఉప  ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, విద్యార్థి దశ  నుంచీ అంచెలంచెలుగా ఎదుగుతూ , నిరు పేదల కోసం నిరంతరం వెంకటస్వామి కృషి చేశారని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ , పార్లమెంటు సభ్యులు మల్లు రవి , గడ్డం వంశీ కృష్ణ, అనిల్ కుమార్ యాదవ్  , శాసనమండలి సభ్యులు కోదండరాం సహా పలువురు నాయకులు  , ఉన్నతాధికారులు హాజరయ్యారు.

midd day

PONGULETI:  ప్రస్తుతం ఉన్న రెవిన్యూ చట్టంలో మార్పులను తీసుకువచ్చి దేశానికే రోల్ మోడల్ గా ఉండేలా నూతన రెవెన్యూ (ఆర్ ఓ ఆర్) చట్టాన్ని తీసుకురానున్నామని రాష్ట్ర రెవెన్యూ  , సమాచార పౌర సంబంధాలు , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.. ప్రస్తుతం ఉన్న రెవెన్యూ చట్టంలో తప్పొప్పులను  సవరించి , అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరించి నూతన చట్టాన్ని తీసుకువచ్చేందుకు  ఉద్దేశించి  పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం  , నెల్లికల్ గ్రామంలో నిర్వహించిన రైతుల ముఖాముఖి కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

**HYD:** రెవెన్యూ సంబంధిత అంశాలపై చర్చించేందుకు  డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి ఇనిస్టిట్యూట్ హైదరాబాద్ లో అక్టోబర్ 6న రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పని చేస్తున్న డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి  సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి ఇనిస్ట్యూట్ ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లను నిర్దేశించిన సమయానికి పూర్తి చేసి అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకి ఆదేశించారు.

PM KISAN: ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ పథకం కింద   18 వ వాయిదా నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు విడుదల చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన దేశ   వ్యాప్తంగా తొమ్మిది కోట్ల  45 లక్షల మంది రైతులకు  20  వేల కోట్ల రూపాయలకు పైగా ప్రత్యక్షంగా వారి ఖాతాలో జమ చేసినట్లు   తెలియజేశారు. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్  , మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాద్ షిండే  , ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

NSD

GOA TRAIN: గోవా లోని వాస్కోడగామా సికింద్రాబాద్ మధ్య తొలి రైలు సేవను కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి కిషన్ రెడ్డి రేపు జెండా ఊపి ప్రారంభిస్తారు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో జరిగే కార్యక్రమాల్లో ఈ కొత్త ప్రత్యేక రైలును ఆయన ప్రారంభిస్తారు వారానికి రెండుసార్లు నడిచే ఈ రైలు వల్ల తెలంగాణకి గోవా కి మధ్య ప్రయాణ సౌలభ్యం ఏర్పడి పర్యాటకం విద్యా వ్యాపారం మొదలైన వివిధ కారణాలతో ప్రయాణించే వారికి మంచి కనెక్టివిటీ ఏర్పడనుంది రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని దక్షిణ మధ్య రైల్వే ఒక ప్రకటన తెలియజేస్తుంది.
PN

KTR: డిసెంబర్ 9వ తేదీనే రుణమాఫీ చేస్తా అని... పది నెలలు గడుస్తున్నా మాఫీ విషయాన్ని పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బోనస్ పేరుతో 500 ఇస్తానని, రైతు భరోసా పేరిట ఏటా 15 వేలు రైతులకు అందజేస్తానని చెప్పి విస్మరించారని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేశారని విమర్శించారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్న డిమాండ్‌తో మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలోని కందుకూరులో ఈరోజు బీఆర్ఎస్ రైతు ధర్నా చేపట్టింది.
పిటిసి, రంగారెడ్డి

SRIDHAR BABU: మూసీ పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్న వారికి ప్రత్యామ్నాయంగా ఇళ్లు ఇప్పించడంతో పాటు వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంద ని ఐ. టి., పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. మూసీ ప్రక్షాళనకు అందరూ కృషి చేయాలని , ఈ మూసీ నదిలో స్వచ్ఛమైన నీరు ప్రవహించే విధంగా, మూసీ ఇరువైపులా సుందరికరణంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. అంతర్జాతీయంగా పేరున్న శంషాబాద్ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. శంషాబాద్ పట్టణంలో నూతనంగా దాదాపు 6 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన పురపాలక సంఘ కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. చదువుకున్న పిల్లలకు రాబోయే కాలంలో స్కిల్ యూనివర్సిటీ ద్వారా వారి నైపుణ్యాన్ని బట్టి శిక్షణ , ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. మహిళలకు మెప్మాతోపాటు ఇతర గ్రూప్ లకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

**SANGAREEDDY:** ఈనెల 25 నుండి సంగారెడ్డి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో ధాన్యం కొనుగోళ్ల పై కలెక్టర్ వల్లూరి క్రాంతి, అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో జిల్లాలో వరి సాగు 1 లక్ష 49 వేల 370 ఎకరాలలో వరి పంట సాగు చేసారని , 37 వేల 342 టన్నులు దిగుబడి వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసినట్లు అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సూపర్ ఫైన్ రకానికి

(సన్న రకాలు) క్వింటాలుకు 2,320 రూపాయలు కామన్ వెరైటీ ధాన్యానికి రూ. 2300 రూపాయలు సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ 500 అదనంగా చెల్లించనున్నట్లు మంత్రి తెలిపారు.

పిటిసి, సంగారెడ్డి

**TUMMALA:** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని , ఇది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఈరోజు మంత్రి ఖమ్మంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ , ప్రభుత్వం చేపట్టే పనులు పది కాలాల పాటు ఉండే విధంగా చూడాలని అన్నారు. ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్న ప్రాంతాల్లో ముందు పనులు చేయాలని మంత్రి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ప్రభుత్వం ఖర్చు చేస్తున్న డబ్బులను సద్వినియోగం చేసుకోవాలని , ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని , ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు.

పిటిసి, ఖమ్మం

**CHESS:** ఈనెల 19న సెర్బియాలో జరుగనున్న యురోపియన్ చెస్ క్లబ్ లోఅమయ అగర్వాల్ , అనయ్ అగర్వాలు ఆడబోతున్నారని, ఇప్పటికే జాతీయ , అంతర్జాతీయ టోర్నమెంట్స్‌లో తమ సత్తాచాటారని ఏకాగ్ర చెస్ అకాడమీ సీఈఓ సందీప్ నాయుడు , ఛీఫ్ కోచ్ చైతన్య అన్నారు. ప్రపంచ ఛాంపియన్స్ పాటు హేమాహేమీలు ఆడే ఈ టోర్నమెంట్లో అమయ, అనయ్ లు తప్పక విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రోజు గంటల తరబడి చెస్ ను సాధన చేసి వారి ప్రతిభకు పదునుపెడుతున్నారని చెప్పారు.

**BHADRADRI KOTHAGUDEM:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు ఛత్తీస్గడ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలో నిన్న జరిగిన ఎన్ కౌంటర్ లో 35 మందికి పైగా మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో తెలుగువారు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలు ప్రకారం జిల్లా సరిహద్దులో పెద్ద ఎత్తున బలగాలని మోహరించి మావోయిస్టుల కదలికలపై నిరంతర నిఘా పెట్టారు. ఇటీవల కాలంలో మావోయిస్టుల కదలికలు అధికంగా ఉన్న చర్ల , కరకగూడెం అడవులతో పాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను స్పెషల్ పార్టీ పోలీసులు జల్లెడ పడుతున్నారు. ఇదిలా ఉండగా.. మరోవైపు సెప్టెంబర్ 21 నుంచి మావోయిస్టు పార్టీ 20 ఏళ్ల వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని మావోయిస్టులు కరపత్రాలు వారం క్రితం చర్ల మండలం సరిహద్దులో కనిపించాయి.
ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలు 37 మంది కి పైగా మావోయిస్టు పార్టీ వారిని కాల్చి చంపడాన్ని సి.పి.ఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి పోటు రంగారావు ఖండించారు. ఇది ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు చర్యగా ఖమ్మం ఆకాశవాణి ప్రతినిధితో చెప్పారు. నారాయణ పూర్ దంతెవాడ సరిహద్దు అడవుల్లో

మావోయిస్టులు సమావేశం అయినట్లు సమాచారం తో కుంబింగ్ చేసి ఎన్కౌంటర్ లో కాల్చివేయడం సమంజసం కాదన్నారు. ఈ మధ్యకాలంలో 180 పైగా మావోయిస్టులు ఎన్కౌంటర్లతో మృతువాతపడ్డారని , చట్ట ప్రకారంగా అరెస్టుచేయడానికి బదులు చంపి వేయడం చట్ట వ్యతిరేక చర్యని పేర్కొన్నారు.
పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

SIRCILLA: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు ప్రభుత్వం కాయకాల్ప అవార్డు దక్కింది. రాచర్ల బొప్పాపూర్ ఆరోగ్య మందిర్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామీణుల ఆరోగ్యం విషయంలో వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో 2022 జులైలో తొలిసారి కాయ కల్ప అవార్డును పొందగా ఈ ఏడాది కూడా ప్రతిష్ఠాత్మక కాయకల్ప అవార్డును రెండోసారి సొంతం చేసుకుంది. అవార్డు కింద ప్రభుత్వం అందించే నగదు ప్రోత్సాహకాన్ని ఆసుపత్రి నిర్వ హణకు వెచ్చించనున్నారు.
పిటిసి, సిరిసిల్లా

**CM**: Chief Minister Revanth Reddy paid tribute to former Union Minister G Venkataswamy, affectionately known as 'Kaka,' on his 95th birth anniversary at an event held at Ravindra Bharathi in Hyderabad today. The Chief Minister praised Kaka’s contributions to Telangana and announced that the State government officially recognized his birth anniversary as ‘Kaka Jayanti’ in honour of his legacy. Reddy highlighted Kaka’s significant role in advocating for Telangana’s Statehood and his efforts in convincing Congress leader Sonia Gandhi to support the state’s formation process. He also commended Kaka for his numerous contributions, including providing housing for over 80,000 poor families and his pivotal role in saving the Singareni Collieries while standing in solidarity with its workers. Chief Minister in his address raised expressed the concerns of residents in the Musi river catchment area and assured them that his government is prepared to allocate 10,000 crore rupees for their welfare. He said if necessary, government lands such as the Malakpet Race Course and Amberpet Police Academy could be used for housing the underprivileged. MID DAY--15
**SUICIDE**: Three members of a family, couple and their son Harish allegedly committed suicide by hanging themselves from the ceiling of their residence in Vaddepalli, Edavalli Mandal, in Nizamabad district yesterday night. According to police, the deceased Harish developed an addiction to online betting and had accumulated significant debt. Despite selling agricultural lands, the family was unable to clear the debts and is believed to have driven them to take this extreme step. A case has been registered, and an investigation is currently underway, police officials added. DESK-7
**TRAIN**: Union Coal and Mines Minister G Kishan Reddy will flag off the inaugural special train between Secunderabad and Vasco Da Gama at Secunderabad Railway Station. The new train service will run twice a week, providing direct and convenient connectivity between Telangana and Goa, benefiting passengers traveling for various purposes such as tourism, education, and business. State Transport Minister Ponnam Prabhakar, GHMC Mayor Vijayalakshmi R. Gadwal, and other officials will attend the event, according to a statement from South Central Railway. PN---7

**ISSF SHOOTING**: In Shooting, Indian pistol shooter Divanshi secured her second individual gold in women's 25m standard pistol event, leading a remarkable clean sweep in event at the ISSF Junior World Championship in Peru. In the corresponding men's event, Suraj Sharma also won gold in the junior men's standard pistol as Mukesh Nelavalli, who already has four gold medals in competition, settled for bronze in this game. India remained at top of the medal tally with a total of 21 medals including 13 gold, two silver and six bronze. NSD-7

**MIM**: A delegation of All India Majlis –e –Ittehadul Muslimeen led by party president Asaduddin Owaisi met Hyderabad Police Commissioner, C V Anand and made a complaint against Swami Yati Narsinganand of Ghaziabad demanding action against him for making blasphemous remarks against Prophet Mohammed during a speech. The delegation sought Police Commissioner to register a case against Swami Yati Narsinganand. Speaking to media persons later, Asaduddin Owaisi said Yati Narsinganand made similar remarks against Prophet Mohammed and was arrested but later released on bail on a condition that he will not repeat it. Owaisi demanded Yati Narsinganand bail should be cancelled immediately. WAJID-9

**BRS**: BRS working president KT Rama Rao warned that the days were not far when Chief Minister Revanth Reddy have to incur the ire of people and farmers due to misrule. Rama Rao was addressing a Mahadharna by farmers at Kandukur in Rangareddy district today. He assured farmers that 14000 acres of land acquired by previous BRS government for Pharma city project would be returned to them. He alleged the government was trying to divert land for other purposes and added Chief Minister was out to promote the real estate interests of his family and his cabinet colleagues. He demanded Chief Minister to spell out the stand of the State government on the fate of prestigious Pharma City project. Rama Rao said he would file a defamation case soon against Chief Minister for his intemperate remarks against him and colleagues. PTC RR—11

**DAY PM**-Prime Minister Narendra Modi released the 18th installment of PM-KISAN scheme. Speaking on this occasion, He said, over 9.4 crore farmers across the country received direct financial benefits, amounting to more than 20 thousand crore rupees. Union Agriculture Minister Shivraj Singh Chouhan , Maharashtra Chief Minister Eknath Shinde along with other dignitaries are present on this occasion. NSD---5

**HYDRA**: Telangana governor Jishnu Dev Varma had approved an ordinance that gives more power to controversial Hyderabad Disaster Response and Asset Monitoring and Protection Agency (HYDRA), an agency demolishing illegal structures in and around Hyderabad. The official gazette notification has been issued according to official sources. The HYDRA ordinance that was approved by the governor will be placed before the assembly in the next session to make it an act, said sources in the government. Through this ordinance, the state government has amended several key Acts. DESK--8

**TGPA**: The RBVRR Telangana Police Academy (TGPA) organized a day-long workshop today to review their implementation and address emerging challenges. The event brought together senior police officials, legal experts, and academic faculty, focusing on the need for ongoing training to ensure effective enforcement of the new legal provisions. Director General of Police (DGP) Dr Jitender, who presided as the Chief Guest, emphasized the importance of

continuous review mechanisms to overcome the initial challenges faced during the implementation phase. Director of TGPA, Abhilasha Bisht, highlighted the need for frequent training workshops, particularly for those in leadership positions within law enforcement. She said Regular workshops help familiarize officers with legal reforms and address critical areas, including operational and logistical challenges in the field," she noted. DGP CID Shikha Goel delivered a detailed presentation. PN-12

**TTD**: Andhra Pradesh Chief Minister N Chandrababu Naidu today insisted that there should be no compromise in service to common devotees and VIP culture should be reduced to normalcy. He said everyone should respect the sentiments of devotees and act accordingly. Chandrababu Naidu, who held a review meeting with TTD officials on various activities emphasised that devotees' feedback on TTD services should be focused on and special efforts be made to collect their opinions and study its feasibility for implementation. He asked the state Endowment Minister Anam Ramnarayan Reddy to implement a feedback mechanism from the devotees at all premiere temples on the lines of Tirumala to improve facilities for pilgrims. ting

**HEADLINES**

1. Telangana Governor Jishnu Dev Varma approves an ordinance giving more power to controversial Hyderabad Disaster Response and Asset Monitoring and Protection Agency (HYDRA). ordinance to be placed before the assembly in the next session.
2. Chief Minister Revanth Reddy praise Former Minister Venkataswamy's significant role in advocating for Telangana's Statehood and his efforts in convincing Congress leadership.
3. BRS working president KT Rama Rao warns that the days were not far when Chief Minister have to incur the ire of people and farmers due to misrule.
4. MIM (ONLY FOR URDU)

**ORDER**

**HYDRA – CM – BRS - -TRAIN--BREAK----DAY PM – TGPI-MIM-TTD-SUICIDE-ISSF**– OTHER ITEMS IF ANY…